# సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

# (ఎస్.ఇ.సి.ఐ)

ఆంధ్రప్రదేశ్ లో, సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క 160 మెగావాట్ సౌర-పవన హైబ్రిడ్ విద్యుత్ కర్మాగారాల యొక్క పర్యావరణ మరియు సామాజిక ప్రభావ విశ్లేషణ (ఇ.ఎస్.ఐ.ఎ) అధ్యయనాల కొరకు సంప్రదింపు సంస్థ.



## కార్యనిర్వాహక సారాంశము: పునరావాస సహాయ కార్యాచరణ ప్రణాళిక - హైబ్రిడ్ పార్క్

## 1.1 పరిచయము

భారత సౌర విద్యుత్ సంస్థ (ఎస్ఇసిఐ), భారత ప్రభుత్వ నూతన మరియు పునరుత్పాదక శక్తి వనరుల మంత్రిత్వశాఖ (ఎం.ఎన్.ఆర్.ఇ) యొక్క పరిపాలనా నియంత్రణ క్రింద ఉండే ఒక ప్రభుత్వరంగ సంస్థ. ఈ సంస్థ ఒక పవన-సౌర హైబ్రిడ్ విద్యుత్తు ప్రాజెక్టును అభివృద్ధి పరచాలని యోచిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురము జిల్లా లోని రామగిరి మరియు ముతవకుంట్ల గ్రామాలలో విద్యుత్తు నిల్వ సౌకర్యముతో ఈ ప్రాజెక్టు మొత్తం 160 మెగావాట్ల విద్యుత్తు ఉత్పాదక సామర్థ్యమును కలిగి ఉంటుంది.

ఈ సౌర-పవన హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టుకి, ప్రపంచ బ్యాంకు యొక్క 'సౌర విద్యుత్తులో నవ్యత మరియు హైబ్రిడ్ సాంకేతికతలు(ఐ.ఎస్.పి.హెచ్.టి) పథకంలో భాగంగా ప్రత్యేక ఋణముతో మద్దతు ఇవ్వబడుతోంది. ఈ ప్రాజెక్టు యొక్క యాజమాన్య హక్కులు ఎస్ఇసిఐ దగ్గర ఉంటాయి మరియు ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తి చేయబడిన విద్యుత్తు, ఎస్ఇసిఐ చే, ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ కమీషన్ నుండి ముందస్తు సమ్మతితో దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందము ద్వారా  ఆంధ్రప్రదేశ్ డిస్కం లకు విక్రయించబడుతుంది.

## 1.2 ప్రాజెక్టు వివరణ

ప్రతిపాదిత సౌర-పవన హైబ్రిడ్ విద్యుత్ పథకములో బాగంగా 120 మెగావాట్ల సామర్థ్యముతో సౌర విద్యుత్ క్షేత్రము, 40 మెగావాట్ల సామర్థ్యము గల పవన క్షేత్రము, బ్యాటరీ నిల్వ సౌకర్యము మరియు రామగిరి పూలింగ్ కేంద్రము నుండి హిందూపూర్ గ్రిడ్ వరకూ 45 కిలోమీటర్ల పొడవుతో విద్యుత్ ప్రసార మార్గము స్థాపించబడతాయి. ప్రతిపాదిత సౌర - పవన హైబ్రిడ్ పార్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురము జిల్లాలోని రామగిరి గ్రామం (రామగిరి మండలం) మరియు ముతవకుంట్ల గ్రామం (కనగానపల్లి మండలం) వద్ద ఏర్పాటు చేయబడుతుంది. గుర్తించబడిన స్థలము యొక్క భౌగోళిక ప్రాంతము 14o21' 29.7" N అక్షాంశము మరియు 77o31' 18.9" E రేఖాంశముల మధ్యన ఉంది. ఈ ఆర్.ఎ.పి ప్రత్యేకించి 45 కిలోమీటర్ల ప్రసార మార్గము కొరకు చేయబడింది.

## 1.3 విధానము

వివిధ ప్రాథమిక మరియు ద్వితీయ స్థాయి డేటా వనరుల సమీక్ష ఆధారంగా కార్యాచరణ ప్రణాళిక ఉంటుంది. స్థానిక సమాజము యొక్క విస్తృత ప్రాథమిక స్థాయి స్థితిని మరియు సామాజిక ఆర్థిక

సరళిని అవగాహన చేసుకోవడానికి మరియు ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలు (పి.ఎ.ఎఫ్ లు) మరియు ప్రాజెక్టు ప్రభావిత వ్యక్తుల(పి.ఎ.పి లు) చట్టబద్ధమైన అర్హతలను గుర్తించడానికి గాను సమగ్రమైన సర్వేల ద్వారా ప్రాథమిక స్థాయి డేటా సేకరించబడింది. ప్రాజెక్టు ప్రాంతము యొక్క క్షేత్రస్థాయి వాస్తవాలు, సామాజిక- ఆర్థిక లక్షణ అంశాలు, భౌతిక అంశాలు మరియు సాంస్కృతిక అంశాలను అవగాహన చేసుకోవడానికి/పరిశీలించడానికి వివిధ సంస్థల నుండి ద్వితీయస్థాయి డేటా/ సమాచారము సేకరించబడింది.

## 1.4 కావాల్సియున్న భూమి

ప్రతిపాదిత హైబ్రిడ్ ప్రాజెక్టుకి కావలసిన మొత్తం భూమి 889.93 ఎకరాలు. ప్రభావితమయ్యే భూమి యొక్క అత్యధిక శాతం (72%) అసైన్డ్ భూమిగా ఉంది మరియు మిగిలిన భూమి (28%) ప్రభుత్వ భూమిగా ఉంది. అసైన్డ్ భూమి, ఈ ప్రాజెక్టుచే ప్రభావితమయ్యే 216 కుటుంబాలకు చెందినదిగా ఉంది. ప్రస్తుతమున్న ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా మిగిలిన ప్రభుత్వ భూముల యొక్క బదిలీ చేపట్టబడుతుంది.

## 1.5 ప్రాజెక్టు ప్రాంతము యొక్క సామాజిక ఆర్థిక సరళి

2011 భారత జనాభా లెక్కల ప్రకారము, అధ్యయన ప్రాంతము యొక్క మొత్తం జనాభా 73,674 కాగా, ఇందులో మగవారు 51.43% మరియు ఆడవారు 48.57% మంది ఉన్నారు. అధ్యయన ప్రాంతము యొక్క సగటు లింగ నిష్పత్తి సుమారుగా 1000 మంది పురుషులకు 944 మంది స్త్రీలుగా ఉంది. ఇది జాతీయ సగటు అయిన 1000 మంది పురుషులకు 933 మంది స్త్రీల కంటే మెరుగ్గా ఉంది. మొత్తం అధ్యయన ప్రాంతము గ్రామీణ నివాసాల క్రిందికి వస్తుంది. అధ్యయన ప్రాంతము యొక్క మొత్తం జనాభా 17,544 కుటుంబాలుగా సమీకరణ చేయబడింది మరియు సగటు గృహనివాసము యొక్క సైజు ఒక్కో ఇంటికి సుమారుగా 4.12 వ్యక్తులుగా ఉంది. అధ్యయన ప్రాంతము యొక్క మొత్తం జనాభాలో 18.81% మంది షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు జాతులుగా ఉన్నారు. మొత్తం జనాభా పైకి, షెడ్యూల్డు కులాలవారు 15.10% గానూ మరియు షెడ్యూల్డు జాతులకు చెందినవారు 3.71% గానూ ఉన్నారు.

అధ్యయన ప్రాంతము యొక్క సగటు అక్షరాస్యత శాతము 53.21% (18.091), ఇందులో పురుషుల అక్షరాస్యత 61.85%, స్త్రీల అక్షరాస్యత 44.18% గా ఉండి అక్షరాస్యతలో లింగ భేదము 17.67% గా చూపుతోంది. వ్యక్తుల పారిశ్రామిక వర్గీకరణపై జనాభా లెక్కల డేటా ఆధారంగా, 38.03% మంది వ్యవసాయదారులు, 45.70% మంది వ్యవసాయ కూలీలు 1.71% మంది కుటీర

పరిశ్రమల్లో పని చేస్తున్నవారు, 14.57% ఇతర పనివిభాగముల క్రిందనూ వస్తున్నట్లుగా చూపుతోంది.

## 1.6 ప్రతికూల సామాజిక ప్రభావాలను తగ్గించుట

పునరావాస సహాయం స్వచ్ఛందంగా జరగనిచో, ప్రపంచ బ్యాంకు కార్యాచరణ విధానము 4.12 ప్రకారము, వ్యవసాయ భూమి మరియు జీవనోపాధుల నష్టానికి సంబంధించి, ప్రాజెక్టు ప్రాంతములో నివసించుచున్న ప్రజలపై ప్రతికూలమైన సామాజిక ప్రభావాలను నివారించడానికి మరియు తగ్గించడానికి ప్రాజెక్టు రూపకల్పన దశలో కృషి చేయడమైనది. ఇందుకు అవకాశము కలగని చోట, ఈ ప్రభావాలను తగ్గించడానికి ప్రతికూల ప్రభావాలు మరియు నివారణ చర్యలను సామాజిక విశ్లేషణ గుర్తించింది. ప్రాజెక్టుచే ప్రభావితమయ్యే ప్రజలు ప్రాజెక్టు నిర్మాణ దశ మరియు పని చేయు దశలో ప్రాజెక్టు వల్ల ప్రయోజనాలను పొందేలా చూసుకోవడానికి ఈ విశ్లేషణలను మరియు నిర్మూలనా చర్యలను పరిగణనలోనికి తీసుకుంటుంది.

## 1.7 లింగసమానత వ్యూహము మరియు మహిళల భాగస్వామ్యము

జనాభా లెక్కలు మరియు సామాజిక-ఆర్థిక సర్వే ప్రకారము, సుమారుగా 48% పిఏపి లు మహిళలు. ఈ మహిళల్లో, 21 మహిళా యాజమాన్య కుటుంబాలు (WHHs) కూడా ఉన్నాయి, మరియు సౌర హైబ్రిడ్ పార్కుచే ప్రభావితమవుతున్న నిస్సహాయ సామాజిక సమూహాలు/కుటుంబాల (SC/ST) నుండి మహిళలు ఉన్నారు. ఇ.ఎస్.ఐ.ఎ ఈ సందర్భంగా గుర్తించబడిన లింగ అసమానతలు మరియు సమస్యలను మరియు స్త్రీలు మరియు పురుషులకు ప్రాజెక్టు వల్ల సమానత్వ ఫలితాలు మరియు ప్రయోజనాల కొరకై వీటిని ప్రస్తావించుటకు తగిన వ్యూహాలను లింగ విభాగము పేర్కొంటున్నది.

## 1.8 సమాజ భాగస్వామ్యము మరియు సంప్రదింపులు

సామాజిక ప్రభావ విశ్లేషణలో భాగంగా బహిరంగ సంప్రదింపులు నిర్వహించబడ్డాయి. ఈ సంప్రదింపుల సందర్భంగా, హక్కుదారులకు ప్రతిపాదిత ప్రాజెక్టు గురించి తెలియజేయబడింది మరియు వారి అభిప్రాయాలు మరియు సలహాలు నమోదు చేసుకోబడ్డాయి. ఈ ప్రక్రియ, కమ్యూనిటీ లోపున విభిన్న సమూహాల యొక్క ముఖ్య సమస్యలు, అవసరాలు మరియు ఆందోళనలను గుర్తించుటలో సహాయపడింది.

## 1.9 వర్తించు పాలసీలు మరియు ఆర్ & ఆర్ చట్రము

భూ సేకరణ మరియు పునరావాస సహాయములో పారదర్శకతతో కూడిన న్యాయమైన పరిహారము హక్కు (RFCTLARR) చట్టము 2013, సామాజిక సంరక్షణలపై భారత ప్రభుత్వము మరియు ప్రపంచ బ్యాంకు విధానాలు, ప్రాజెక్టు వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను నివారించుటకు, తగ్గించుటకు మరియు నిర్మూలించుటకు మరియు సానుకూల ప్రభావాలు, సుస్థిరత్వము మరియు అభివృద్ధి ప్రయోజనాలను పెంపొందించుటకు గాను రూపకల్పన దశలో సామాజిక ప్రభావ విశ్లేషణలను నిర్వహించాలని పేర్కొంటున్నాయి.

అదనంగా, ప్రతిపాదిత ప్రాజెక్టు కొరకు ఒక ఇ.ఎస్.ఎం.ఎఫ్ ను నియోగించుకోవడమైనది. ఇందులో, స్వచ్ఛందంగా జరగని పునరావాస సహాయ కార్యక్రమాలపై RFCTLARR చట్టము 2013; ఇతర జాతీయ మరియు రాష్ట్ర ప్రభుత్వాల శాసనాలు; మరియు ప్రపంచ బ్యాంకు యొక్క నిర్వహణ విధానాలు OP 4.12 ఆధారంగా ప్రాజెక్టు యొక్క భాగాంశాలన్నింటి కొరకు ఆర్.పి.ఎఫ్ లు చేరి ఉన్నాయి. ఆర్.పి.ఎఫ్ లో భాగంగా, RFCTLARR చట్టము 2013 యొక్క నిబంధనలు మరియు ప్రపంచ బ్యాంకు యొక్క నిర్వహణ విధానాలు OP 4.12 ఆధారంగా ఒక అర్హతా అవకాశాల మాత్రిక అభివృద్ధి చేయబడింది. ప్రతికూల సామాజిక ప్రభావాలను తగ్గించడానికి తగు నిర్మూలనా చర్యలు కూడా పునరావాస సహాయ కార్యాచరణ ప్రణాళిక లో చేర్చబడ్డాయి.

## 1.10 ప్రాజెక్టు యొక్క ప్రభావిత వ్యక్తులు (PAP లు)

హైబ్రిడ్ ప్రాజెక్టు కారణంగా మొత్తం 216 కుటుంబాలు ప్రభావితం అవుతాయి. వీటి పైకీ, రామగిరి గ్రామం కొరకు ప్రభావితమయ్యే 135 కుటుంబాలకు మరియు ముతవకుంట్ల గ్రామం కొరకు ప్రభావితమయ్యే 60 కుటుంబాలకు సర్వే నిర్వహించబడింది. మిగిలిన 21 కుటుంబాలు (7 కుటుంబాలు రామగిరి గ్రామములో మరియు ముతవకుంట్ల గ్రామము లోని 14 ప్రభావిత కుటుంబాలు) ఈ సర్వే సందర్భంగా హాజరు కాలేదు. పి.ఎ.ఎఫ్ లు మరియు పి.ఎ.పి ల యొక్క పంపిణీ వివరాలు పట్టిక **1.1 లో ఇవ్వబడ్డాయి. ప్రాథమిక సర్వే ఆధారంగా ప్రభావిత వ్యక్తుల యొక్క సగటు కుటుంబ పరిమాణము 3.99 గా ఉంది; ఇది జిల్లా సగటు 4.16 కంటే తక్కువగా ఉంది.**

**పట్టిక -1: ప్రాజెక్టు వల్ల ప్రభావితమయ్యే కుటుంబాలు మరియు వ్యక్తులు**

| ప్రభావితమయ్యే గ్రామాలు | ప్రభావితమయ్యే కుటుంబాల సంఖ్య | ప్రభావితమయ్యే వ్యక్తుల సంఖ్య |
|---|---|---|
| రామగిరి | 142 | 559 |
| ముతవకుంట్ల | 74 | 303 |
| **మొత్తం** | **216** | **862** |

## 1.11 సంస్థాగత ఏర్పాటు మరియు అమలు ప్రణాళిక

పునరావాస సహాయ కార్యాచరణ ప్రణాళిక (ఆర్.ఎ.పి), ఈ ప్రణాళిక అమలు కొరకు సముచితమైన సంస్థాగత ఏర్పాట్ల యొక్క వివరాలు మరియు పద్ధతులను అందజేస్తుంది. ఎస్ఇసిఐ/ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి, కార్పొరేట్ ఆఫీసులో ఒక పర్యావరణ మరియు సామాజిక అధికారిని కలిగియుంటారు, అతనికి తోడుగా ఒక ఫీల్డ్ ఆఫీసర్ మరియు ప్రాజెక్టు రూపకర్తల నుండి ఒక ప్రతినిధి ఉంటారు. ప్రాజెక్టు యొక్క అమలు సందర్భంగా ఉత్పన్నం కాగల ఏవైనా విజ్ఞాపనలకు ఎస్ఇసిఐ యొక్క ఫీల్డ్ ఆఫీసర్ మొదటి స్థాయి సంప్రదింపు వ్యక్తిగా ఉంటారు. భూస్వాధీనము మరియు పరిహారధనము పంపిణీ కార్యక్రమాలు ప్రాజెక్టు మొదలైన 15 నెలల కాలము లోగా పూర్తి అవుతాయని యోచించబడుతోంది.

## 1.12 సమస్యల పరిష్కార విభాగం

సమస్యలు/వివాదములను వేగవంతంగా పరిష్కరించడానికి, ఒక మూడంచెల విజ్ఞప్తి పరిష్కార పద్ధతి నెలకొల్పబడుతుంది. రాష్ట్ర స్థాయి మరియు ప్రాజెక్టు స్థాయి, అదే విధంగా ఎస్ఇసిఐ స్థాయిలో తగు సిబ్బందితో ఒక సమగ్ర వ్యవస్థ నెలకొల్పబడుతుంది. సమస్యలు ఏవైనా ఉన్నచో, వ్యక్తిగతంగా, ఒక ముఖ్య చిరునామాకు లిఖితపూర్వకంగా, ఇమెయిల్, లేదా సంబంధిత అధికారులకు నేరుగా కాల్ చేయడం ద్వారా సమర్పించవచ్చు.

## 1.13 ప్రాజెక్టు ప్రణాళిక అమలు కాలవ్యవధి

చేపట్టవలసియున్న వివిధ కార్యక్రమాల యొక్క ప్రణాళికను పునరావాస అమలు ప్రణాళికతో

సివిల్ పనుల అమలు ప్రణాళికను స్పష్టంగా అనుసంధానిస్తూ పునరావాస సహాయ కార్యాచరణ ప్రణాళిక లో చేర్చడమైనది. పరిహారధనము చెల్లించబడిన తర్వాత మాత్రమే భూమి మరియు సంబంధిత ఆస్తుల స్వాధీనత జరుగుతుంది, మరియు వర్తించిన చోట, ప్రాజెక్టుచే ప్రభావితమైన వ్యక్తులకు పునరావాస స్థలాలు మరియు స్థానాంతర భత్యములు ఇవ్వబడ్డాయి. ఆమోదించబడిన ప్రణాళికకు అనుగుణంగా పునరావాస సహాయ కార్యాచరణ ప్రణాళిక యొక్క అమలు కొరకు తగినంత మంది అనుభవజ్ఞులైన సిబ్బందిని నియమించుకొను/నియోగించుకొను బాధ్యతను అమలుచేయు సంస్థ చూసుకుంటుంది.

## 1.14 శిక్షణ, నైపుణ్యాల పెంపుదల మరియు ఆదాయ ఉత్పన్నము

ప్రాజెక్టు ముందస్తు స్థాయి స్థితిలో ప్రాజెక్టు ప్రభావిత వ్యక్తుల జీవనోపాధి పరిస్థితులను పునరుద్ధరించడం పునరావాస కార్యాచరణ ప్రణాళిక యొక్క ఉద్దేశ్యాలలో ఒకటి. ప్రాజెక్టు క్రింద, ప్రాజెక్టుచే ప్రభావితమయ్యే వ్యక్తులు కనీసం "తమ మునుపటి జీవన ప్రమాణాలను తిరిగి పొందగలిగి ఉండేలా" చూసుకోవడానికి గాను జీవనోపాధుల పునరుద్ధరణ మరియు పెంపుదలపై ప్రధానంగా దృష్టి సారించబడుతుంది. ఈ దిశగా కొన్ని శిక్షణా కార్యక్రమాలు మరియు ఆదాయ ఉత్పన్నతా అవకాశాలు గుర్తించబడ్డాయి.

## 1.15 పర్యవేక్షణ మరియు విశ్లేషణ

ఈ పునరావాస సహాయ కార్యాచరణ ప్రణాళిక, పర్యవేక్షణ మరియు మదింపు (ఎం & ఇ) కొరకు ఏర్పాట్లు నెలకొల్పుతుంది. పునరావాస సహాయ కార్యాచరణ ప్రణాళిక అమలు యొక్క అంతర్గత పర్యవేక్షణకు ఎస్.ఇ.సి.ఐ బాధ్యత వహిస్తుంది. పునరావాస సహాయ కార్యాచరణ ప్రణాళిక అమలు మరియు సమ్మతి వహింపును మదింపు చేయడానికి ఒక బాహ్య సంస్థ నియమించబడుతుంది.

## 1.16 వ్యయాలు మరియు బడ్జెట్

బడ్జెట్ స్వాభావికంగా సూచనాత్మకంగా ఉంటుంది మరియు ప్రస్తుతమున్న ధరల ప్రకారము లెక్కింపు చేయబడిన విభిన్న వ్యయ విభాగాల కొరకు కేటాయింపులను కలిగియుంటుంది. ఈ వ్యయాలు, సామాజిక-ఆర్థిక సర్వేలు మరియు జనాభా గణన/రెవిన్యూ శాఖ డేటా ద్వారా సేకరించబడిన సమాచారము మరియు ప్రస్తుత మార్కెట్ ధరలపై ఆధారపడి లెక్కించబడ్డాయి. ప్రాజెక్టు అమలు మరియు మదింపు కొరకు భూస్వాధీనత శాఖ నుండి పునరావాసము మరియు పునరావాస కార్యక్రమాల కొరకు సూచించబడిన మొత్తం బడ్జెట్ సంబంధిత కేటాయింపులు సుమారుగా రు. 23 కోట్లుగా ఉంది. పునరావాస కార్యాచరణ ప్రణాళిక (ఆర్.ఎ.పి) కొరకు అంచనా

వేయబడిన వ్యయము ఈ దిగువ **పట్టిక 1.2 లో చూపించడమైనది.**

**పట్టిక-2: ఎస్.ఇ.సి.ఐ క్రింద ఇ.ఎస్.ఎం.ఎఫ్ యొక్క నిబంధనల యొక్క అర్హతావకాశాల ప్రకారము పునరావాస కార్యాచరణ ప్రణాళిక (ఆర్.ఎ.పి) కొరకు అంచనా వేయబడిన వ్యయము**

| వ. నం. | అంశములు | యూనిట్ | పరిమాణము | యూనిట్ ధర (రూ.లలో) | మొత్తము (రు. లలో) |
|---|---|---|---|---|---|
| 1 | అసైన్డ్ భూమి | ఎకరాలు | 643.85 | 3,25,000* | 20,92,51,250 |
| 2 | నిస్సహాయ కుటుంబాలకు సహాయత (ఇఎం ప్రకారము) | నంబర్లు. | 216 | 50,000 | 1,08,00,000 |
| 3 | పిఎపి లకు శిక్షణ సహాయత (ఇఎం ప్రకారము) | కుటుంబాల సంఖ్య | 216 | 10,000 | 21,60,000 |
| 4 | పునరావాస సహాయ కార్యాచరణ ప్రణాళిక యొక్క పర్యవేక్షణ మరియు విశ్లేషణ మరియు ఆర్.ఎ.పి, జి.ఎ.పి అమలు కోసం సంస్థ నియామకము | - | - | టోకు మొత్తము | 15,00,000 |
| 5 | జి.ఆర్.సి | - | - | టోకు మొత్తము | 2,00,000 |
| 6 | అవగాహనా కల్పన మరియు సంప్రదింపుల కొనసాగింపు | | | టోకు మొత్తము | 2,00,000 |
| 7 | జీవనోపాధులు మరియు సామర్థ్య పెంపుదల శిక్షణలు | | | టోకు మొత్తము | 22,50,000 |
| 8 | బాహ్య పర్యవేక్షణ మరియు విశ్లేషణ | | | టోకు మొత్తము | 10,00,000 |

| వ. నం. | అంశములు | యూనిట్ | పరిమాణము | యూనిట్ ధర (రూ.లలో) | మొత్తము (రు. లలో) |
|---|---|---|---|---|---|
| 9 | పునరావాస సహాయ కార్యాచరణ ప్రణాళిక అమలుచేయు సంస్థ | | | టోకు మొత్తము | 15,00,000 |
| | **ఉప-మొత్తం** | | | | **22,88,61,250** |
| 10 | చిల్లర ఖర్చులు, మొత్తం వ్యయముపై @ 2 % | | | | **45,77,225** |
| | **మొత్తం** | | | | **23,34,38,475** |

*ప్రభుత్వ ధరల ఆధారంగా*